తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

బుధవారం, అక్టోబర్ 08, 2025 | సంపుటి-1 సంచిక-296 పేజీలు-12

The Largest Readers Local Digital Daily





# సాగుతున్న సమ్మె

- దసరా సెలవుల అనంతరం తెరుచుకున్న హాస్టల్స్, ఆశ్రమ స్కూల్స్
- ఆందోళన బాటలో డైలీ వర్కర్లు, కుక్ లు
- విద్యార్థులను తప్పని ఇబ్బందులు
- 26రోజులుగా కొనసాగుతున్న ఆందోళనలు
- హక్కులు సాధించుకునే వరకు సమ్మె సాగిస్తామని హెచ్చరిక

తమ సమస్యలు పరిష్కరించాలంటూ గిరిజన సంక్షేమ శాఖ వసతిగృ హాల్లో పనిచేస్తున్న రోజువారీ ఔట్సోర్సింగ్ కార్మి కులు చేపట్టిన సమ్మె మంగళవారం తో 26వ రోజు కొనసాగుతోంది. పెండింగ్ వేతనాలు విడుదలైనా, ప్రధాన సమస్యల పరి ష్కారం కోసం పోరాటం కొనసాగిస్తామని కార్మి కులు ప్రకటించారు. వేతన బకాయిలు తాత్కాలిక ఉపశమనం మాత్రమేనని, తమ డిమాండ్లు నెరవేరే వరకు విధులు బహిష్కరిస్తామని తేల్చి చెబుతున్నారు. దీంతో జిల్లాలోని గిరిజన సంక్షేమ వస తిగృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో వంటచేసే వర్క ర్లు లేక విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నా యి.దసరా సెలవు లతో దాదాపు 15 రోజుల పాటు హాస్టళ్లు మూతపడి ఉండడంతో ఈ సమస్య పెద్దగా కనిపించకపోయినా.. సెలవుల అనంతరం కార్మికుల సమ్మె ప్రభావం అధికంగా ఉం టుందని అధికారులు చెబుతుండడం గమనార్హం.

- మెదక్ ప్రతినిధి, సిరి న్యూస్

వివరాలు 3లో



# భూసేకరణ వేగవంతం చేయాలి

- ట్రిబుల్ ఆర్, నిమ్జ్, టి జి ఐ సి ప్రాజెక్టుపై దృష్టి పెట్టండి
- అవార్డు ఫైళ్లు వెంటనే ఫైనలైజ్ చేయాలని అధికారులకు ఆదేశాలు
- రెవెన్యూ, నేషనల్ హైవే అథారిటీ, అధికారులతో కలెక్టర్ సమీక్ష
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

4

## హత్య కేసులో నిందితుని జీవిత ఖైదు




సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

2



2

## ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరగాలి

- స్ట్రాంగ్ రూము,ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్

## వాల్మీకి జీవితం ఆదర్శప్రాయం

- ఇతిహాసాల్లో మొదటిది వాల్మీకి రామాయణం
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

2

# స్థానికం సందడేది?




- మారుమూల గ్రామాల్లోని ఎన్నికలు
- గుమ్మడిదల మండలంలోఐదు ఎంపీటీసీలకు ఒక జడ్పిటిసి ఎనిమిది గ్రామపంచాయతీలకు మాత్రమే ఎన్నికలు
- జాతీయ రహదారి గ్రామాలకు నూతన మున్సిపాలిటీగా ఏర్పాటు

5

## గుమ్మడిదలలో కనిపించని ఎన్నికల కోలాహలం

## ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

- ప్రతి అధికారి సమన్వయంతో పనిచేయాలి
- సంగారెడ్డి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్
- జిల్లా ప్రజా పరిషత్ లో ఫ్లయింగ్ స్క్వాడ్, జోనల్ అధికారులు, స్టాటికల్ సర్వే లైన్స్ టీం సభ్యులు, సహాయ వ్యయ పరిశీలకులకు శిక్షణ
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనర్ లతో శిక్షణ

4



4

## కలిసిరాని రిజర్వేషన్లు!

- నేటి హైకోర్టు ఆదేశాలకు కోసం ఆశావాహుల ఎదురుచూపులు
- ఆ తర్వాతే పోటీ కోసం రంగంలోకి దిగనున్న నాయకులు



# వాల్మీకి జీవితం ఆదర్శప్రాయం

- ఇతిహాసాల్లో మొదటిది వాల్మీకి రామాయణం
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ అక్టోబర్,07(సిరిన్యూస్) :** వాల్మీకి జీవితం అందరికీ ఆదర్శప్రాయమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,అదనపు కలెక్టర్ నగేష్,బీసీ సంక్షేమ శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచం ఉన్నంత వరకు రామాయణ, వాల్మీకి చరిత్ర ఉంటుం దని, ఇతిహాసాల్లో మొదటిది రామాయణమని వాల్మీకి మహర్షి చూపిన బాటన ప్రతి ఒక్కరూ నడిచి నీతి నిజాయితీతో జీవించాలన్నారు.మానవతా విలువలను, ఉన్నతమైన అంశాలను రామాయణం అడుగడుగునా మనకు బోధిస్తుందని, అటువంటి గొప్ప కావ్యాన్ని రచించిన మహర్షి వాల్మీకి జయంతిని జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

- ఆత్మశోధన ద్వారా మనిషి నుండి మహానుభావుడుగా మారిన వాల్మీకి మహర్షి
- జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు



**మెదక్, అక్టోబర్ 07(సిరిన్యూస్)** మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహర్షి వాల్మీకి తొలుత దొంగగా జీవనం సాగించినప్పటికీ,తన గురువు గారి బోధనల ద్వారా ప్రేరణ పొంది,పశ్చాత్తాపంతో సద్గుణ మార్గం వైపు మళ్ళరన్నారు. ఆత్మశోధన ద్వారా మహానుభావుడిగా మారి,మనందరికీ ఆదర్శప్రాయమైన రామాయణం అనే గ్రంథాన్ని రచించారని తెలిపారు. మన మనసు మారితే ఎవరైనా మహానుభావులుగా ఎదగగలరని సూచించారు. ఆయన చూపిన సత్యం,ధర్మం, నీతి మార్గాల్లో నడుచుకుంటూ సమాజానికి సేవ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్.మహేందర్, డీఎస్పీలు,సుభాష్ చంద్ర బోస్,రంగనాయక్,సీఐలు మధుసూదన్ గౌడ్,సందీప్ రెడ్డి,ఆర్ఐలు రామకృష్ణ, శైలేందర్,ఏఓ మణి, ఎస్ఐలు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ గ్రంథాల్లో రామాయణం ముకుటాయమానం

- కలెక్టరేట్‌లో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు
- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య




**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 7 (సిరి న్యూస్) :** రామాయణ గ్రంధాన్ని రచించి లోకానికి పరిచయం చేసిన మహనీయుడు వాల్మీకి మహర్షి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ముఖ్య అతిథిగా హాజరై, మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రచించిన రామాయణం, భారత సాంస్కృతిక వారసత్వానికి ఆధారం అయిందని పేర్కొన్నారు. మహర్షి వాల్మీకి రామాయణంలో సకల సద్గుణాలతో సీతా రాముల జీవితాన్ని వర్ణించడం జరిగిందన్నారు. సనాతన భారతీయ గ్రంథాల్లో రామాయణం ముకుటాయమానంగా నిలుస్తుందని, మనిషి నైతిక విలువలతో జీవించడానికి దోహదపడుతుందని కొనియాడారు. ఇంత గొప్ప గ్రంధాన్ని రచించిన మహర్షి వాల్మీకి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గర్వకారణమన్నారు.యువత వాల్మీకి రామాయణంలోని విలువలను ఆచరణలో పెట్టితే సమాజం మరింత అభివృద్ధి దిశగా సాగుతుందని అన్నారు. జిల్లా నలుమూలల వాల్మీకి జయంతిని ప్రజలందరూ నిర్వహించుకోవడంతో పండుగ వాతావరణం నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సూపరెంటెండెంట్ విజయలక్ష్మి, బిసి వెల్ ఫేర్ సహాయ సంక్షేమ అధికారిణి డిఓ అమరజ్యోతి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి

- స్ట్రాంగ్ రూము,ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్

**మెదక్అక్టోబర్07(సిరిన్యూస్) :** రాబోయే స్థానిక సంస్థలు ఎంపిటిసి,జడ్పీటిసి,సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో గురుకుల పాఠశాల/జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా,నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.స్ట్రాంగ్ రూములు భద్రత,సీసీ కెమెరా, పోలీస్ బందోబస్తు,ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగంపై ఆయన ఆరా తీశారు.ఎన్నికల సమయంలో ఎటువంటి లోపాలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, లెక్కింపు రూముల్లో విద్యుత్, లైటింగ్,భద్రత వంటి అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల అధికారుల అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సౌకర్యాలు కల్పనపై ధ్రువీకరణ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జెడ్పీ సీఈవో ఎల్లయ్య,మెదక్ ఆర్డీవో రమాదేవి,ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుని జీవిత ఖైదు

- చివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 7 (సిరి న్యూస్):** సదాశివపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న హత్య కేసులో నిందితుడైన పెద్దగొల్ల బీరప్ప కు యావజ్జీవ కారాగార శిక్ష, రూ.100 జరిమానా విధిస్తూ, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి జి.భవానీచంద్ర తీర్పు ఇచ్చారు. జరిమానా చెల్లించని యెడల 3 రోజుల సాధారణ జైలు శిక్ష విధించాలని ఆదేశించారు. కేసు వివరాలలోనికి వెళ్లితే నిందితుడు పెద్దగొల్ల బీరప్ప కుటుంబ కలహాలతో భార్యను వదిలి సదాశివపేటలో కూలి పని చేసుకొని జీవిస్తున్నాడు. ట్రాక్టర్ బ్యాటరీ దొంగతనం విషయంలో మృతుడు పాపయ్య, మరి కొందరు తనను తిట్టి, అవమానించగా, పాపయ్య తనపై మూత్రం పోశాడని మనసులో ఉంచుకొని, తనను అవమానించిన పాపయ్య ను చంపాలని నిర్ణయించుకొని, 05 ఆగష్టు 2021 నాటి రాత్రి సుమారు ఉదయం 3 గంటల సమయంలో లక్ష్మీ కాంప్లెక్స్ వద్ద నిద్రలో ఉన్న పాపయ్యను ఒక పెద్ద రాయితో తలకు మూడు సార్లు బలంగా కొట్టి హత్య చేశాడు. ఇట్టి విషయమై ఫిర్యాది పెద్దగొల్ల సుభాష్ తన తండ్రిని చంపిన పెద్దగొల్ల బీరప్ప పై చట్టరిత్యా తగు చర్య తీసుకోవలసిందిగా సదాశివపేట పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేయగా అప్పటి యస్.హెచ్.ఓ సంతోష్ కుమార్ ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసి, ఇన్వెస్టిగేషన్ అనంతరం న్యాయ స్థానంలో చార్జ్ షీట్ దాఖలు చేయగా, కేసు పూర్వపరాలను విన్న ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి జి.భవానీచంద్ర నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. నిందితునికి శిక్షపడేలా కృషి చేసిన అధికారులు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శైలజ, అప్పటి యస్.హెచ్.ఓ., ఇన్వెస్టిగేషన్ అధికారి, సంతోష్ కుమార్ ఇన్స్పెక్టర్, ప్రస్తుత యస్.హెచ్.ఓ. వెంకటేశ్ ఇన్స్పెక్టర్, కోర్ట్ డ్యూటీ కానిస్టేబుల్స్ రవీందర్, కోర్ట్ లైజనింగ్ అధికారి రాజశేఖర్, కె.సత్యనారాయణ ఎస్ఐ.లను ఎస్పీ అభినందించారు.



- దసరా సెలవుల అనంతరం తెరుచుకున్న హాస్టల్స్, ఆశ్రమ స్కూల్స్
- ఆందోళన బాటలో డైలీ వర్కర్లు, కుక్ లు
- విద్యార్థులను తప్పని ఇబ్బందులు
- 26రోజులుగా కొనసాగుతున్న ఆందోళనలు
- హక్కులు సాధించుకునే వరకు సమ్మె సాగిస్తామని హెచ్చరిక



# సాగుతున్న సమ్మె

**మెదక్ ప్రతినిధి:సిరి న్యూస్:** గతంలో వేతనాలు, సమస్యల పరిష్కారం కోసం కార్మికులు సమ్మె చేసినా అది నాలుగైదు రోజుల్లోనే ముగిసేది. కానీ ఈసారి కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ సమ్మెను ఉధృతంగా కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర అధికారులు 6 నెలల పెండింగ్ వేతనాలు విడుదల చేశారు. అయితే పెండింగ్ వేతనాలే కాదని, పనికి తగిన వేతనం ఇవ్వాలని, జీతాలు తగ్గిస్తూ తీసుకొచ్చిన జీఓలను రద్దు చేయాలని తదితర డిమాండ్లతో సమ్మె కొనసాగిస్తున్నారు. కార్మికుల సమ్మెకు కార్మిక, విద్యార్థి సంఘాలు మద్దతు తెలపడంతో కనీస సమస్య లు పరిష్కారం అయ్యేవరకైనా పోరు కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలిసింది. పెండింగ్ వేతనాలు విడుదలైన నేపథ్యంలో, ప్రభుత్వం మిగిలిన డిమాండ్ల పరిష్కారంపై ఎంతవరకు దృష్టి సారిస్తుందనే దానిపై కార్మికులు, విద్యార్థులు నిరీక్షిస్తున్నారు. వేతన బకాయిల విడుదల కొంత సానుకూల పరిణామమైనా. కార్మికులు తమ భవిష్యత్కు భద్రత కోరుకుంటు న్నారు. సమస్యల పరిష్కరించేలా ఉన్నతాధికారు లు జోక్యం చేసుకోవాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు..

### వార్డెన్లపై ఒత్తిడి..

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతిగృ హాల్లో పని చేసే డెయిలీ వేజ్ వర్కర్లు 3650, మంది, ఔట్ సోర్సింగ్ వర్కర్లు 600 మంది ఉండగా ఉమ్మడి మెదక్ జిల్లాలో 100 కు పైగా డైలి వర్కర్లు సమ్మె చేస్తున్నారు. వీరంతా సమ్మెలోకి వెళ్లిన రోజు నుంచి అక్కడ వారు చేసే పనుల కోసం రోజు వారీ కూలీలను ఏర్పాటు చేసుకోవాలని ఉన్నతాధి కారులు వసతిగృహ సంక్షేమ అధికారులకు సూచించారు. ఇంత వరకూ బాగానే ఉన్నా.. అడ్డాపై పని చేసే కూలీలు రోజువారీ కూలీ రూ.600 నుంచి రూ.1,000 వరకు డిమాండ్ చేస్తుండడంతో వార్డెన్లు ఆందోళన చెందుతున్నారు. అసలే బిల్లులు రాక ఇబ్బందులు పడు తుంటే ఇప్పుడు రోజువారీ వేతనాలు చెల్లించి కూలీలను ఎక్కడి నుంచి తీసుకురావాలని మధన పడుతున్నారు. వసతి గృహాల్లో విద్యార్థులకు వంట చేసి పెట్టడం, అధికారులు ఆదేశాలను పాటించడంలో కొంతమంది వార్డెన్లు ఒత్తిడికు లోనవుతు న్నారనే చర్చ జరుగుతోంది.

### సమస్యలు పరిష్కరించాలి..



ఎన్నో ఏళ్లుగా వసతిగృ హాల్లో పని చేస్తున్న మాకు కనీస వేతనాలు ఇవ్వడం లేదు. ఇచ్చే జీతమే తక్కువైనా అవి కూడా నెలనెలా ఇవ్వడం లేదు. నాలుగు డిమాండ్లతో మేం ఐక్యంగా సమ్మె చేస్తున్నాం. అవి పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తాం.

**శ్రీకాంత్ డైలి వర్కర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు. మెదక్**

### ఇళ్ళు గడవడం కష్టంగా ఉంది.



హాస్టల్స్ లో ఉండి చదువుకునే విద్యార్థులకు ఏండ్ల తరబడి అన్ని విధాలుగా సేవలు అందిస్తున్నాం. కానీ మాకు పనికితగ్గ వేతనాలు ఇవ్వడం లేదు. ప్రభుత్వం ఇచ్చే వేతనలతో కుటుంబం గడవడం కష్టంగా మారింది. మా సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలి.

**సునంద-ప్రధాన కార్యదర్శి. మెదక్ జిల్లా**

### ప్రభుత్వం మా గోడువిని సమస్యలు పరిష్కరించాలి



గత 26 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదు.చాలీ చాలని వేతనాలతో ఏండ్ల తరబడి పనిచేస్తున్నాం. తాము సమ్మె సందర్భంగా న్యాయమైన సమస్యలను మాత్రమే పరిష్కరించాలని కోరుతున్నాం.ఇప్పటికైనా ప్రభుత్వం తమ గోడు విని ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలి లేదంటే సమ్మ ఉధృతం చేయాలి

**నూనె శేఖర్ కోశాధికారి. మెదక్**

# హక్కులు సాధించేవరకు సమ్మె కొనసాగిస్తాం

- **డైలీ వైజ్, కాంటినిజెంట్ వర్కర్ల జేఏసి రాష్ట్ర కన్వీనర్ మాడే పాపారావు**
- **26వ రోజు గిరిజన కాలేజీ హాస్టల్ ముందు వర్కర్ల ఆందోళన**

**మెదక్ ప్రతినిధి:సిరి న్యూస్:** హక్కులు సాధించుకునే వరకు సమ్మె కొనసాగిస్తామని తెలంగాణ డైలీ వైజ్, కాంటినిజెంట్ వర్కర్ల జేఏసి రాష్ట్ర కన్వీనర్ మాడే పాపారావు హెచ్చరించారు. తెలంగాణ గిరిజన ఆశ్రమ స్కూల్స్ పనిచేస్తున్నడైలీ వైజ్, కాంటినిజెంట్ వర్కర్ల జేఏసి ఆధ్వర్యంలో వర్కర్లు మంగళవారం మెదక్ లోని గిరిజన కళాశాల హాస్టల్ ముందుచేపట్టిన సమ్మె 26వరోజుకుచేరింది.వీరిసమ్మెకు మద్దతు తెలిపి సమ్మె లో పాల్గొని మాడే పాపారావు మాట్లాడుతూ 26రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యే లను కలిసి తమ గోడు చెప్పుకున్నామని, అయినా వారిలో చలనం రావడం లేదని ఆరోపించారు.తమేమి గొంతెమ్మ కోరికలు కోరడం లేదని, తమకు న్యాయ బద్దంగా ఇవ్వాల్సిన బెనిఫిట్స్ మాత్రమే అడుగుతున్నామన్నారు. 212 జీవో ను సవరించి 2014 నాటికి ఐదెండ్లు సర్వీస్ ఉన్న వారందరిని పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. కొత్త మెనూ పెరిగిన పనిభారానికి అనుగుణంగా కార్మికులను పెంచలన్నారు. పూర్తికాలం పనిచేస్తున్న కార్మికులకు పూర్తి వేతనాలు ఇవ్వాలన్నారు. విద్యార్థులతో పాటు కార్మికులకు కూడా రెండు జతల యూనిఫాం, ఐడి కార్డులుఇవ్వాలన్నారు.కార్మికులకు రూ 10 లక్షల ప్రమాద భీమా కల్పించాలని కోరారు.ఏండ్ల తరబడి అనేక సమస్యలతో సతమతమవుతున్నామని, వేంటనే సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం యూనియన్ ప్రధాన కార్యదర్శి జె. సునంద కోశాధికారి ఏ. మాధవి సలహాదారు నూనె శేఖర్ ఉపాధ్యక్షులు డి. సువర్ణ సభ్యులు భూలక్ష్మి,జ్యోతి, పెంటమ్మ,రజిత,కిషన్,సురేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# భూ సేకరణ వేగవంతం చేయాలి

- త్రిబుల్ ఆర్, నిమ్జ్, టి జి ఐ సి ప్రాజెక్టుపై దృష్టి పెట్టండి
- అవార్డు ఫైళ్లు వెంటనే ఫైనలైజ్ చేయాలని అధికారులకు ఆదేశాలు
- రెవెన్యూ, నేషనల్ హైవే అథారిటీ, అధికారులతో కలెక్టర్ సమీక్ష
- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 7 (సిరి న్యూస్):** జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న త్రిబుల్ ఆర్, నిమ్జ్, టి జి ఐ సి ప్రాజెక్టులకు భసేకరణ పనులు వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో త్రిబుల్ ఆర్, నిమ్జ్, టి జి ఐ సి భూ సేకరణ పనులపై రెవెన్యూ, నేషనల్ హైవే అథారిటీ, పరిశ్రమల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆయా ప్రాజెక్టులకు భూ సేకరణ వేగవంతంగా చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో కలెక్టర్ చర్చించారు భూ సేకరణ వేగంగా పూర్తి చేయడమే కాకుండా తక్షణమే రైతులకు ప్రయోజనం అందేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. భూ సేకరణకు సంబంధించి రైతులకు చెల్లించాల్సిన అవార్డు ఫైళ్లను వెంటనే ఫైనలైజ్ చేయాలని అధికారులకు ఆదేశించారు. వేరువేరు దశల్లో ఉన్న పనులను సమగ్రంగా సమీక్షించాలన్నారు. పెండింగ్ లో ఉన్న భూ సేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేసి రైతులకు చెల్లించాల్సిన నగదు సకాలంలో అందించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ చర్యల ద్వారా భూసేకరణ పనులు సమర్థవంతంగా పూర్తి అవ్వడమే కాకుండా, రైతులకు తక్షణమే ప్రయోజనం కలిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి,సంగారెడ్డి ఆర్డీఓ రాజేందర్ ,నేషనల్ హైవే అథారిటీ అధికారులు, పరిశ్రమల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కలిసిరాని రిజర్వేషన్లు!

- నేటి హైకోర్టు ఆదేశాలకు కోసం ఆశావాహుల ఎదురుచూపులు
- ఆ తర్వాతే పోటీ కోసం రంగంలోకి దిగనున్న నాయకులు



**మనోహరాబాద్, అక్టోబర్ 7. సిరి న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని ప్రకటించడంతో నాయకుల్లో ఆశలు మొలకెత్తాయి. రెండేళ్ల నుండి ఎంపీటీసీలు, జడ్పిటిసి, సర్పంచులు, వార్డు సభ్యులు లేకపోవడంతో ప్రజా ప్రతినిధులు ఏమి చేయాలో అర్థం కాకుండా పోయింది. ఈసారి ఎలాగైనా స్థానిక సంస్థల్లో పోటీ చేసి గెలుపొందాలని నిర్ణయానికి వచ్చారు. కొంతమంది తాము ప్రజా ప్రతినిధిగా గెలుపొందుతానని ఆశతో లక్షలాది రూపాయల సొంత డబ్బులతో గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. దీంతో ప్రజలు సైతం ఈ ఎన్నికల్లో నీవు పోటీ చేస్తే తాము గెలిపిస్తామని హామీలు ఇచ్చారు. ఈ సమయంలోనే ప్రభుత్వ ఆదేశాల మేరకు గత నెల 27న అధికారులు రిజర్వేషన్లు ప్రకటించా రు. ఈ రిజర్వేషన్లను చూసి ఆశావాహుల ఆశలు ఆవిరయ్యాయి. తమకు ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచు, వార్డు మెంబర్ కు సరైన రిజర్వేషన్ రాకపోవడంతో తమకు కలిసి రాదని ఇతర గ్రామం నుండి, ఇతర వార్డు నుండి ఉన్న రిజర్వేషన్ ప్రకారం పోటీ చేస్తే గెలుస్తానా... లేదా... అన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి. కొంతమంది ఆశావాహులు ఇప్పటినుండే ఆ ప్రాంత పెద్ద మనుషులు, ఇతర పార్టీ, సొంత పార్టీ నాయకులతో మంతనాలు జరుపుతూ రాత్రి వేళలో దావతులు ఇస్తున్నారు. మరి కొంతమంది ఆశావాహులు నేడు హైకోర్టు విచారణ అనంతరం ఇచ్చే తుది తీర్పు తమకు రిజర్వేషన్ కలిసొస్తుందని, ప్రస్తుతమున్న రిజర్వేషన్ కంటే వేరే రిజర్వేషన్ వచ్చే అవకాశం ఉందని ఆశావాహులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. తీర్పు తదనంతరం వచ్చే రిజర్వేషన్లపై నాయకులు ఆశలు పెట్టుకుంటున్నారు. ఆ తరువాత పోటీ చేస్తామా... చేయమా... లేక కలిసొచ్చే రిజర్వేషన్ ప్రాంతం నుండి పోటీ చేద్దామా అనే ఆలోచనలో ఆశావాహులు ఉన్నారు.



# ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి




- ప్రతి అధికారి సమన్వయంతో పనిచేయాలి
- సంగారెడ్డి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్
- జిల్లా ప్రజా పరిషత్ లో ఫ్లయింగ్ స్కాడ్, జోనల్ అధికారులు, స్టాటికల్ సర్వే లైన్స్ టీం సభ్యులు, సహాయ వ్యయ పరిశీలకులకు శిక్షణ
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనర్ లతో శిక్షణ

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 7 (సిరి న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా జరగడానికి ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికలు-2025 నేపథ్యంలో జిల్లాలో ఎంపిక చేసిన ఫ్లయింగ్ స్కాడ్ టీం సభ్యులకు, జోనల్ అధికారులు, స్టాటికల్ సర్వే లైన్స్ టీం సభ్యులు, సహాయ వ్యయ పరిశీలకులకు మాస్టర్ ట్రైనర్ లతో అవగాహన, శిక్షణ కార్యక్రమం జిల్లా పరిషత్ సీఈవో జానకి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించడానికి అధికారులు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ప్రతి ఒక్క అధికారి కేటాయించిన బాధ్యతలను విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. తమ ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో రెండు విడతలలో జరగనున్న ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికల వివరాలను అదనపు కలెక్టర్ అధికారులకు వివరించారు. ఎన్నికల షెడ్యూలు ప్రకారం అధికారులు ఎన్నికల నిబంధనల అమలు, ఎన్నికల లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయ పరిశీలన, చెక్ పోస్టుల ఏర్పాటు చెక్ పోస్టుల ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవకతవకలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. మాస్టర్ ట్రైనర్ లతో ఎన్నికల విధానం పర్యవేక్షణ చర్యలు రికార్డుల పరిశీలన వ్యయ పరిశీలన విధానం అధికారులకు సమగ్రంగా శిక్షణ ఇచ్చారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు, సర్వే లైన్స్ టీంలు తక్షణం విధుల్లోకి వచ్చి ప్రజల్లో ఎన్నికల పట్ల నమ్మకం కలిగించేలా పనిచేయాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఓటర్లను ప్రభావితం చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే వెంటనే క్షేత్రస్థాయిలోకి సంబంధిత టీంలు వెళ్లి వాస్తవాలను పరిశీలించి, ఏం సి సి కోడ్ నిబంధనలను అనుసరించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఈడిఎస్ సి కార్పొరేషన్ అధికారి రామాచారి, రెవెన్యూ శాఖ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



# స్థానికం.. సందడేది?

## గుమ్మడిదలలో కనిపించని ఎన్నికల కోలాహలం

- మారుమూల గ్రామాల్లోని ఎన్నికలు
- గుమ్మడిదల మండలంలో ఐదు ఎంపీటీసీలకు ఒక జడ్పిటిసి ఎనిమిది గ్రామపంచాయతీలకు మాత్రమే ఎన్నికలు
- జాతీయ రహదారి గ్రామాలకు నూతన మున్సిపాలిటీగా ఏర్పాటు




**( సిరి న్యూస్, గుమ్మడిదల రూరల్ )** రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు శంఖారావం పూరించడంతో గుమ్మడిదల మండలంలో ఎన్నికల కోలాహలం ఆశించిన స్థాయిలో కనిపించడం లేదని చెప్పవచ్చు. గుమ్మడిదల మండలం ఎంపీటీసీ స్థానాలతో పాటు సర్పంచ్ ఎన్నికలకు పూర్తిస్థాయిలో ఎన్నికలు జరిగేవి కానీ గుమ్మడిదల పురపాలక సంఘం ఐదు గ్రామపంచాయతీలతో కలిపి నూతన పురపాలక సంఘంగా ఏర్పాటు కావడం జరిగింది. దీనితో మండలంలో కొంత భాగం మాత్రమే ఎన్నికలకు సిద్ధం కావలసిన పరిస్థితి ఎదురవుతుంది.

### 12 ఎంపీటీసీలకు ప్రస్తుతం 5 మాత్రమే

గతంలో గుమ్మడిదల నూతన మండలం గా ఏర్పాటు జరిగిన తర్వాత వచ్చిన ఎన్నికలలో 12 ఎంపీటీసీ స్థానాలతో ఎన్నికల బరిలోకి దిగడం జరిగింది కానీ ప్రస్తుతం 5 ఎంపీటీసీ స్థానాలతో గుమ్మడిదల మండలం అధ్యక్ష స్థానం వ్యవస్థ ఏర్పడుతుంది. ఏడు ఎంపీటీసీ స్థానాలు కలిగిన గ్రామాలు నూతనంగా గుమ్మడిదల పురపాలక సంఘంగా ఏర్పాటు జరగడంతో అందులో పోయినాయి. ప్రస్తుతం బీసీ మహిళకు మండల అధ్యక్ష స్థానం కైవసం కావడంతో కేవలం ఐదు ఎంపీటీసీ స్థానాలు పోటీ చేయవలసిన పరిస్థితి ఏర్పడింది అందులో రెండు ఓసి జనరల్, ఒకటి బీసీ జనరల్, ఒకటి బీసీ మహిళ, ఎస్సీ జనరల్ స్థానాలను కేటాయించడం జరిగింది. నాలుగు స్థానాల నుండి బీసీ మహిళ ఎవరు పోటీకి నిలబడిన వారికి ఎంపీపీ స్థానం దక్కించుకునే అవకాశాలున్నాయి. నలుగురు ఏ పార్టీకి మద్దతు ఉంటుందో ఆ పార్టీకి చెందినవారు ఎంపీపీ స్థానానికి అర్హత కావలసిన పరిస్థితి ఎదురవుతుంది.

### 13 గ్రామపంచాయతీలకు గాను 8 పంచాయతీలలో ఎన్నికలు

ప్రస్తుతం గుమ్మడిదల మండలంలో 13 గ్రామ పంచాయతీలగాను కేవలం 8 గ్రామపంచాయతీలకు మాత్రమే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వెలువడిన నోటిఫికేషన్లు ఎన్నికలు జరుగుతున్నాయి మిగతా 5 గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలో విలీనం కావడంతో ఎన్నికలు లేకుండా పోయాయి. కేవలం కొత్తపల్లి, నల్లవల్లి, అనంతారం, వీరారెడ్డిపల్లి, మంబాపూర్, కానుకుంట, నాగిరెడ్డిగూడెం, రామ్ రెడ్డి బాయ్ గ్రామాలలో మాత్రమే సర్పంచ్ ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. కానీ ఆశించిన వారికి రిజర్వేషన్లు అనుకూలించకపోవడంతో కొంతమంది నాయకులు నిరాశతో ఉన్నారు. రిజర్వేషన్లు అనుకూలించిన నాయకులు వారి వారి వర్గాల వారిని మచ్చిక చేసుకుంటున్నారు.

### మున్సిపాలిటీ ఏర్పాటుతో తగ్గిన ప్రభావం

గుమ్మడిదల మండలం ఏర్పాటు జరిగిన తర్వాత కొన్ని గ్రామపంచాయతీలు మున్సిపాలిటీగా రూపుదిద్దుకోవడంతో మండలంలో ఆశించిన స్థాయిలో ఎన్నికల కోలాహలం కనిపించడం లేదు. కేవలం మండల కేంద్రానికి మారుమూల గ్రామాలలో మాత్రమే ఈ ఎంపీటీసీ జడ్పీటీసీ సర్పంచ్ ఎన్నికలు కొనసాగుతున్నాయి. జాతీయ రహదారిపై ఉన్న ఐదు గ్రామపంచాయతీలు కలిపి మున్సిపాలిటీగా ఏర్పాటు కావడంతో ఎన్నికల కోలాహలం లేకుండా పోయింది.

# కానరాని ఎన్నికల వాతావరణం




### ఎక్కడ చూసిన సడి సందడి లేని గ్రామాలు

**వెల్దుర్తి అక్టోబర్ 07,( సిరి న్యూస్ ):** వెల్దుర్తి మండలం లోని ఏ గ్రామంలో చూసిన ఎన్నికల సందడి మాత్రం కనబడత లేదు పల్లెల్లో రిజర్వేషన్లు, తెలిసినప్పటినుండి కొన్ని గ్రామాలలో రిజర్వేషన్లు కలిసి రాకపోవడంతో అసలు ఎన్నికల సందడి కనిపించటం లేదని మండల కింది స్థాయి నాయకత్వం అసంతృప్తిగా ఉన్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొన్నటివరకు అంతో ఇంతో జోరుగా కేంద్ర పథకాలను ఇంటింటికీ ప్రచారం చేసిన భారతీయ జనతా పార్టీ నాయకులకు కూడా నిరుత్సాహంగా ఉండడం కూడా ఈ రిజర్వేషన్లు కారణం కావచ్చు అంటున్నారు. ఇవన్నీ పోతే బిఆర్ఎస్ మండల నాయకులు మాత్రం గ్రామాలలో సంతృప్తిగా ఉన్నట్టు కనబడుతుంది . కారణం ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం ఉండడం , మరొకవైపు నర్సాపూర్ ఎమ్మెల్యే మండలం పై సీత కన్ను ఉండడం నాయకులకు రిజర్వేషన్లు కలిసి రాకపోవడం ఒకందుకు మంచిదని భావిస్తున్నారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్నా 6 గ్యారంటీలలో పింఛన్లు, పెంచకపోవడం , మహిళలకు ఇస్తానన్న నెలకు 2500 రూపాయలు,మహిళకి ఇవ్వకపోవడం , కళ్యాణ లక్ష్మి, తులం బంగారం ఇవ్వకపోవడం, కనీసం బతుకమ్మ పండుగ చీరలు కూడా ఇవ్వకపోవడంతో, ప్రజలలో ప్రభుత్వంపై చాలావరకు అసంతృప్తి ఉండడం, వీటన్నిటి వలన కాంగ్రెస్ మండల నాయకులకు స్థానిక ఎన్నికలలో ప్రజలు పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తారో ఇవ్వరో అన్న అనుమానం కూడా ఉండేదిఅని , కానీ ఇప్పుడు వచ్చిన రిజర్వేషన్ల వల్ల మండల నాయకత్వానికి ఒక వైపు అసంతృప్తి, మరొకవైపు ఈ గ్యారంటీల అమలులో ప్రభుత్వం వైఫల్యం కూడా ఒకవైపు మంచి దేనని కొందరు నాయకులు భావిస్తున్నట్టు తెలుస్తుంది. ఇక భారతీయ జనతా పార్టీ వైపు చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు జరిగిన తర్వాత ఎంపీ ఎలక్షన్లో కొంత మెరుకు మండలంలో కొన్ని గ్రామాల్లో ఆధిక్యం తీసుకువచ్చిన నాయకులు ఉత్సాహంతో చాలా వరకు కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజల వరకు తీసుకెళ్లడం వారికి మండలం లో పార్టీ దిన దిన అభివృద్ధి చెందింది కానీ ఈ మధ్యకాలంలో కొందరు గుర్తుతెలీయని ఇదే పార్టీకి చెందిన నాయకులు గాంధీ జయంతి రోజున గాంధీ విగ్రహం ధ్వంసం చేయడంతో మండలంలోని కొంతవరకు భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకతనే వస్తుందని మండల ప్రజలు ఆలోచిస్తున్నారు. కావున రిజర్వేషన్లు అనుకూలంగా రాకపోవడంతో మూడు పార్టీలకు ఎంతో కొంత లాభదాయకమని మేధావి వర్గం భావిస్తున్నారు.

# గూడూరు గురుపీఠంలో అభిషేక అర్చనలు



- గురు పీఠం ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదానం

**శివంపేట్ అక్టోబర్ 7 ( సిరి న్యూస్):** శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న గూడూరు శ్రీగురుపీఠంలో మంగళవారం పౌర్ణమి పర్వదినం సందర్భంగా షిరిడి సాయిబాబా అభిషేకం, విష్ణు సహస్రనామంతో అభిషేకం, అష్టోత్తర అర్చనలను శ్రీగురుపీఠం ప్రధాన అర్చకులు శక్తి తివారి, ఆశిష్ తివారి ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతోపూజా కార్యక్రమాలు నిర్వహించారు. షోడోపచార పూజా ప్రారంభంలో ట్రస్ట్ మెంబర్లతో సహా దాతల పేర్లపైన గోత్ర నామాలతో సంకల్పం చేసి, పూజలునిర్వహించారు.శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతీ గురుపరంపర దత్తావతారుల దేవాలయంలో కూడా ట్రస్ట్ సభ్యులు, దాతల పేర్లపైన తమ తమ గోత్రనామాలను సంకల్పం చేసి షోడోపచార పూజలు ఆచరించి, కన్నుల పండగగా హారతి సమర్పించారు. ఈసందర్భంగా ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు జిన్నారం పెద్ద గోని జి. శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు శ్రీషిరిడి సాయిబాబా మధ్యాహ్న హారతి నిర్వహించడం జరుగుతుందని, సాయంత్రం 6 గంటలకు దూప్ హారతి రాత్రి 8 గంటల 30 నిమిషాలకు తేజ్ హారతి నిర్వహించడం జరుగుతుందని, భక్తులందరూ ఈ అవకాశం ను సద్విని చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం భక్తులకు ట్రస్ట్ తరుపున గూడూరు శ్రీ గురు పీఠం ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగోనిజి. శివకుమార్ గౌడ్. రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, కల్లూరి వెంకటేష్, ట్రస్టు సభ్యులు రాజ్యం బిక్షపతి యాదవ్, హనుమంత్ గుప్త,స్వామివారి సేవకులు బల్కంపేట భాస్కర్, కొంతాన్ పల్లి కే. సత్యనారాయణ గౌడ్, బల్కంపేట భాస్కర్. కొత్త గొల్ల యాదగిరి భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరాంజనేయ స్వామి ద్వితీయ వార్షికోత్సవం



**చేగుంట అక్టోబర్ 07,సిరి న్యూస్) :**చేగుంట మండలం చందాయిపెట్ గ్రామంలో ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు మాజీ ఎంపీటీసీ పబ్బ నగేష్ గుప్తా, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ముందుగా ఉదయం గణపతి పూజ, పుణ్యహవాచనం, స్వామికి ఏకాదశ మన్యుస్తూ అభిషేకం, సిందూరం, ఆకు పూజ,మన్యుస్తూక హవనము, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు, అనంతరం తీర్థ ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమం, నిర్వహించారు, ఈ కార్యక్రమానికి దూర ప్రాంతాల నుండి భక్తులకు, ఆలయ కమిటీ సభ్యులు సకల సౌకర్యాలు కల్పించారు, ఈ కార్యక్రమంలో శ్రీరామ్ పండరి గుప్తా, నగేష్ గుప్తా, అచంపేట యాదగిరి, ఆనందాస్ ఆంజనేయులు, జుకంటి శోభన్, శిల బలేష్ గుప్తా, వెంకటేష్ గుప్తా, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి

- జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్



**చేగుంట అక్టోబర్ 07,సిరి న్యూస్) :**చేగుంట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్ సందర్శించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని, గర్భిణీలకు సాధారణ ప్రసవం పై అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమం లో మండల వైద్యాధికారి అనిల్ కుమార్, అని సోద్దిన్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, స్వాతి,ఏఎన్ఎం లు జ్యోతి, భాగ్య, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# బ్యాంకర్లు నిర్దేశించిన రుణా లక్ష్యాలను సాధించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ అక్టోబర్ 7 (సిరిన్యూస్) :** ప్రభుత్వ,ప్రైవేటు బ్యాంకర్లు నిర్దేశించిన రుణా లక్ష్యాలను సకాలంలో సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ బ్యాంకు అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా బ్యాంక్ అధికారులతో గూగుల్ మిట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెదక్ జిల్లా అంటేనే వ్యవసాయ ఆధారిత జిల్లా అని,ఈ సంవత్సరం అధిక మొత్తం కంటే ఎక్కువగా వర్షాలు పడడం వల్ల ఖరీఫ్-రబి సీజన్లో సమృద్ధిగా పంటలు పండే అవకాశం ఉందన్నారు. డిసెంబర్ మాసం కల్లా 80 శాతం రుణ లక్ష్యాలను సాధించాలన్నారు. ప్రజా అవసరాల కోసం ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులు ప్రతి బ్రాంచ్ ను, ప్రతి సెక్టార్ ను టార్గెట్ గా చేసుకొని నిర్దేశించిన రుణాల లక్ష్యాలను సాధించాలన్నారు. వ్యవసాయ పారిశ్రామిక, స్వయం సహాయక,ముద్ర, ఎమ్మెస్ ఎంఈ,సూక్ష్మ, చిన్న,మీడియం ఎంటర్ప్రైజెస్, లకు నిర్దేశించిన రుణాలను ఆర్బిఐ నిబంధనల మేరకు, ప్రజా అవసరాల కొరకు అందించాలన్నారు. బ్రాంచ్ ల వారీగా బ్యాంక్ మేనేజర్లతో మాట్లాడి నిర్దేశించిన రుణాల లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ డిఆర్డిఏ శ్రీనివాసరావు,బ్యాంక్ అధికారులు మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.



## సమాచార హక్కు చట్టంను సమర్ధవంతంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ అక్టోబర్07(సిరిన్యూస్) :** సమాచార హక్కు (RTI) చట్టం, 2005,ప్రభుత్వ అధికారుల పనితీరులో పారదర్శకత , జవాబుదారీతనాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఒక మైలురాయి చట్టంగా ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.సమాచార హక్కు చట్టం వారోత్సవాలపై కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమైన చట్టం అమలులోకి వచ్చినందుకు ప్రభుత్వం నుండి సమాచారం పొందే హక్కు గురించి పౌరులలో అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం అక్టోబర్ 5 నుండి 12 వరకు RTI వారోత్సవాన్ని జరుగుతాయన్నారు.ఈ వారంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్లు,రెవెన్యూ డివిజన్లు మరియు మండల ప్రధాన కార్యాలయాలలో అన్ని విభాగాలలో RTI దినోత్సవ వేడుకలు 2025 కు గాను నిర్వహించాలని తెలిపారు.



# తపస్ జాతీయ విద్యా సదస్సుకు హాజరైన నాయకులు



**చేగుంట అక్టోబర్ 07,సిరి న్యూస్) :** అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షణిక్ మహాసంఘ్ (తపస్) ఆధ్వర్యంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ లో అక్టోబర్ 5 నుండి 7 వరకు జామ్ డోలి లోని కేశవ విద్యా పీఠం లో జరుగు జాతీయ విద్యా సదస్సు కు మెదక్ జిల్లా నుండి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్,జిల్లా ఉపాధ్యక్షులు వెంకటస్వామి, తిరునగిరి నర్సింలు, రాజేశ్వర్, మెదక్ డివిజన్ ఇంచార్జ్ మార్గం రాజు, మల్లేశం, మధుమోహన్, సిద్ధూ, బిక్షపతి పాల్గొన్నారు. ఈ సదస్సు లో జాతీయ నూతన విద్యా విధానం, సిపిఎస్ రద్దు, ఎస్జీటీ ఉపాధ్యాయులకు యం. ఎల్. సి. ఓటు హక్కు, టెట్ మినహాయింపు, జి ఓ 317, విద్యారంగం లో నూతన ఆవిష్కరణలు, విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పై పలు తీర్మానాలు చేయనున్నట్లు వారు తెలిపారు.

# ఇరుకు రోడ్డుతో ఇబ్బందులు



- పారిశ్రామిక ప్రాంతానికి చాలీ చాలని రోడ్డు నిర్మించి చేతులు దులుపుకున్న అధికారులు
- భారీ వాహనాల రాకపోకలకు గంటల తరబడి నిరీక్షణ
- రోడ్డు వెంట లేని వీధి దీపాలు
- రాత్రి వేళల్లో ఇబ్బందులు పడుతున్న కార్మికులు

**మనోహరాబాద్, అక్టోబర్ 7. సిరి న్యూస్) :** పారిశ్రామిక ప్రాంతానికి చాలీచాలని రోడ్డును ఐలా అధికారులు నిర్మించి వదిలేశారు. దీంతో పారిశ్రామిక ప్రాంతానికి వచ్చిపోయే భారీ వాహనాలు ఇరుకు రోడ్డు వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని పలువురు వాపోతున్నారు. దీంతో గంటల తరబడి వందలాది వాహనాలు నిలిచిపోతున్నాయి. మండలంలోని కూచారం పారిశ్రామిక ప్రాంతానికి కాలకల్ జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు నుండి డిలై వెళ్లే రోడ్డు వరకు గతంలో నిర్మించిన రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో వివాహనదారులతోపాటు కార్మికులు ఇబ్బందులు పడ్డారు. ఇది గమనించిన టీజీఐఐసి అధికారులు స్పందించి సిసి రోడ్ నిర్మాణం చేపట్టారు. ఈ రోడ్డు కేవలం 18 ఫీట్ల వెడల్పుతో నిర్మించడంతో పరిశ్రమలకు వచ్చిపోయే భారీ వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రెండు వాహనాలు ఎదురెదురుగా వస్తే చాలీచాలని రోడ్డు వల్ల వాహనాలు వెళ్లలేకపోతున్నాయి. దీంతో గంటల తరబడి ఇతర వాహనాలు నిలిచిపోవడంతో పలువురు ఇబ్బందులు పడుతున్నారు. ఇకపోతే ఈ సీసీ రోడ్డు పక్కన మట్టి పోయకపోవడంతో రోడ్డు ఇరుకుగా మారి వాహనాలు సిసి రోడ్డు కిందికి దిగలేని పరిస్థితి ఏర్పడింది. కనీసం 30 ఫీట్ల వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేపడితే వివాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఉండవని వాహనదారులు తెలిపారు. ఇదిలా ఉండగా కాలకల్ సర్వీస్ రోడ్డు నుండి కూచారం పారిశ్రామిక ప్రాంతానికి దాదాపు నాలుగు కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఈ రోడ్డు వెంట వీధి దీపాలు ఏర్పాటు చేయకపోవడంతో రాత్రి వేళల్లో పరిశ్రమలకు వెళ్లడానికి, పరిశ్రమల నుండి నివాస గృహాలకు రావడానికి కార్మికులు చీకట్లో ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహిళా కార్మికుల ఇబ్బందులు వర్ణనాతీతం. ఇప్పటికైనా ఐలా అధికారులు స్పందించి వీధి దీపాలు ఏర్పాటు చేసి కార్మికుల ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు. అలాగే ఇరుకుగా నిర్మించిన రోడ్డును మరింత వెడల్పుగా రోడ్డు నిర్మాణం చేపట్టి ఇబ్బందులు తీర్చాలని వాహనదారులు కోరుతున్నారు.



# సొసైటీ చైర్మన్ కు సన్మానం



**చేగుంట అక్టోబర్ 06,సిరి న్యూస్) :** చేగుంట సహకార సంఘం అధ్యక్షులుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన అయిత రఘురాములు ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర కోశాధికారి, తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్, జిల్లా కెమిస్ట్ అండ్ డ్రాగ్గిస్ట్ అధ్యక్షులు ఆదేశాల మేరకు, చేగుంట,నార్సింగి, చిన్న శంకరంపేట్ ఉమ్మడి మండలాల మెడికల్ అసోసియేషన్ సభ్యులు, చేగుంట సహకార సంఘం (సొసైటీ) అధ్యక్షులుగా రెండవసారి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అయిత రఘురాములు ను పట్టణ కేంద్రం లోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేగుంట మెడికల్ ఏరియా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, గోపాల్, డాక్టర్ రమేష్, కృష్ణమూర్తి, నాగేశ్వరరావు, సత్యం, ఆంజనేయులు, శ్రీనివాస్, మధు, లక్ష్మణ్, ప్రకాష్, అఖిల్, భాస్కర్, రమేష్, రమణ, మధు, బొమ్మ కృష్ణమూర్తి, సోమరాజు, శేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో వ్యక్తి మృతి



**చేగుంట అక్టోబర్ 07,సిరి న్యూస్) :** అప్పుల బాధతో మృతి చెందిన సంఘటన చేగుంట మండలం పొలంపల్లి గ్రామం లో చోటు చేసుకుంది. వివరాలకు వెళితే గ్రామానికి చెందిన వట్టెం రమేష్ (32)తన సంసార విషయంలో అప్పులు అయినాయి అని తరచూ భార్యాభర్తలు మధ్య గొడవ పడుతుండగా అక్టోబర్ 04. నాడు తన ఇంట్లో ఉన్న పురుగు మందు తాగ గా, విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు,చికిత్స పొందుతూ నేడు మరణించినాడు, ఇట్టి విషయంలో మృతిని మామ అయిన ఏశం కిషన్, ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చేగుంట ఎస్ ఐ శ్రీ చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు.

# చికిత్స పొందుతూ యువకుడు మృతి

**కొల్చారం అక్టోబర్ 7( సిరి న్యూస్) :**మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన సారా యాదగిరి 32 గత వారం రోజుల క్రితం పోచం శెట్టిపల్లి చౌరస్తా నుండి కొల్చారం వైపు వస్తుండగా బైక్ అదుపు తప్పి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం మెదక్ నుండి హైదరాబాద్ తరలించారు మూడు నాలుగు రోజులపాటు నారాయణ మల్లారెడ్డి లో చికిత్స పొందారు పరిస్థితి విషమించడంతో నిమ్స్ ఆస్పత్రికి తరలించగా మంగళవారం అర్ధరాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు సార యాదగిరి గ్రామంలో అందజేసే మంచి పేరును సంపాదించుకున్నారు అందరితో కలుపుగాలుపుగ ఉండే యాదగిరి చికిత్స పొందుతూ మృతి చెందడం పట్ల కొల్చారం గ్రామ అఖిలపక్షాల నాయకులతోపాటు గ్రామ ప్రజలు సైతం కన్నీటి పర్యంతరం అయ్యారు యాదగిరి కి ఘనంగా వీడ్కోలు పలికేందుకు అతన్ని చిరకాల స్నేహితులతో పాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కొల్చారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు మృతునికి భార్య ఇద్దరు కుమారుడు ఉన్నారు..

# విద్యాప్రమాణాలు పెంచే విధంగా కృషి చేయాలి



- జిల్లా విద్యాధికారి రాధా కిషన్

**శివంపేట్ అక్టోబర్ 7 (సిరి న్యూస్) :** శివంపేట మండలం లో విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచే కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాధికారి రాధా కిషన్ మరియు అకాడమిక్ మానిటర్ అధికారి సుదర్శన్ మూర్తి ,నవీన్ ,రాజు సి ఎస్ ఎఫ్ ఫౌండేషన్ సభ్యులు సిరి ఆదిత్య ,మండల విద్యాధికారి బుచ్చానాయక్ తో కలిసి వివిధ పాఠశాలలో పర్యటించి విద్యార్థుల విద్యా ప్రమాణాలు తెలుసుకున్నారు. అందులో భాగంగా ప్రాథమిక పాఠశాల దొంతి, హనుమాన్ నగర్ ,చెంది, పిల్లుట్ల, కొంతనపల్లి, దంతానపల్లి ఉన్నత పాఠశాలలను సందర్శించారు. విద్యార్థుల విద్య తెలుసుకొనుటకై విద్యార్థులకు డిక్టేషన్ చెప్పడం మరియు వారి చేత రాయించడం పిల్లలకు చదివించడం గణితంలో చతుర్విధ ప్రక్రియలు పరిశీలించారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల పైన ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల స్థాయిని పెంచాలని లేనిపక్షంలో ఉపాధ్యాయుల పైన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం మండల విద్యాధికారి బుచ్చ నాయక్ మాట్లాడుతూ మధ్యాహ్నం మూడు గంటల తర్వాత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేశారు.విద్యా ప్రమాణాల అవశ్యకతను జిల్లా విద్యాధికారి రాధాకృష్ణన్ వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ షాప్‌లో షార్ట్ సర్క్యూట్



**చేగుంట అక్టోబర్ 7 (సిరి న్యూస్) :** చేగుంట పట్టణ కేంద్రంలోని డిఆర్ ఇంజనీరింగ్ వర్క్స్ షాప్ లో మంగళవారం సాయంత్రం షాక్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం సంభవించింది. విషయం తెలుసుకున్న యజమాని ముస్తఫా అహ్మద్ ఫైర్ స్టేషన్ కి కాల్ చేసి తెలుపగా వారు వెంటనే వచ్చి ఆస్తి నష్టం జరగకుండా మంటలు ఆర్పినారు. డి ఆర్ ఇంజనీరింగ్ వర్క్స్ యజమాని ముస్తఫా అహ్మద్ మాట్లాడుతూ తనకు సుమారుగా రెండు లక్షల ఆస్తి నష్టం జరిగినదని తెలిపినారు.



# రాష్ట్ర స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలకు భారీ ఏర్పాట్లు

- అక్టోబర్ 16, 17, 18 తేదీలలో వాలీబాల్, కబడ్డీ రాష్ట్ర స్థాయి క్రీడలు
- మూడు రోజులపాటు పటాన్ చెరులో క్రీడా సంబరాలు
- క్రీడల నిర్వహణకు ప్రత్యేక కమిటీలు
- మూడు రోజులపాటు క్రీడాకారులకు వసతి సౌకర్యాలు
- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, అక్టోబర్,7, (సిరి న్యూస్) :** పట్టణంలోనీ మైత్రి మైదానం కేంద్రంగా ఈనెల 16, 17, 18 తేదీలలో నిర్వహించనున్న 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి కబడ్డీ, వాలీబాల్ క్రీడల కోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం పటాన్ చెరు పట్టణం లోని మైత్రి స్పోర్ట్స్ క్లబ్ భవనంలో క్రీడల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులతో ఆయన ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలను నిర్వహించేందుకు పటాన్ చెరు కు అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరగా ఇందుకు సమ్మతించినట్లు ఆయన తెలిపారు. అండర్ 17 బాలుర వాలీబాల్, అండర్ 14 బాలురు, బాలికల కబడ్డీ పోటీలను అక్టోబర్ 16, 17, 18 తేదీలలో పటాన్ చెరు పట్టణం లోని మైత్రి మైదానంలో నిర్వహించ బోతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 420 మంది క్రీడాకారులతో పాటు 200 వందల మంది వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది క్రీడలలో పాల్గొనబోతున్నారని తెలిపారు. వీరందరికి మూడు రోజులపాటు భోజనం, వసతి, బహుమతులు సొంత నిధులతో అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలలో విజేతలుగా నిలిచిన జట్లను సైతం సొంత నిధులతో జాతీయ స్థాయి పోటీలకు పంపిస్తున్నట్లు తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గాన్ని రాష్ట్ర, జాతీయ క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. క్రీడల సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు, మున్సిపాలిటీ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్ శాఖల అధికారులతో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మూడు రోజులపాటు పటాన్ చెరు కేంద్రంగా జరగబోతున్న స్కూల్ గేమ్స్ క్రీడలను



విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పటాన్ చెరు డిఎస్పి ప్రభాకర్, సిఐ వినాయక్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటి కమిషనర్ సురేష్, మండల విద్యాశాఖ అధికారులు పిపి రాథోడ్, నాగేశ్వరరావు నాయక్, సుధాకర్, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, గౌసుద్దీన్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# పత్తిరైతుకు మద్దతు ధర కోసం స్లాట్ బుకింగ్ తప్పనిసరి

- ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, మార్కెటింగ్ శాఖ ఈ.మల్లేశం






**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 7 (సిరి న్యూస్) :** పత్తి రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు సీసీఐ కి పత్తి విక్రయించాలంటే కపాస్ కిసాన్ యాప్ లో తప్పనిసరిగా స్లాట్ బుక్ చేసుకోవాలని మార్కెటింగ్ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఈ. మల్లేశం అన్నారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కపాస్ కిసాన్ యాప్ పై వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ ల అధికారులకు జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి రియాజ్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఈ. మల్లేశం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పత్తి రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు సీసీఐకి పత్తి విక్రయించాలంటే రైతులు ముందుగా కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకుని సిసిఐ కేంద్రానికి పత్తిని తీసుకెళ్లాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వం ఈ సీజన్లో పత్తి కొనుగోళ్ల కోసం కొత్త కపాస్ కిసాన్ యాప్ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం ఈ ఏడాది క్వింటాలు నాణ్యమైన పత్తికి రూ. 8110 రూపాయలు మద్దతు ధర నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నూతన యాప్ పై వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. కపాస్ కిసాన్ యాప్ లో వివరాల నమోదు తో సందేహాల నివృత్తి కోసం ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్ 18005995779 కేటాయించినట్లు తెలిపారు. ఈ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని యాప్ లో రైతు పేరు, జెండర్, పుట్టిన తేదీ, ఆధార్ నంబర్, గ్రామము, రైతు పట్టాదార్ పాస్ పుస్తకం నెంబర్, పంట సాగు చేసిన సర్వే నెంబర్, విస్తీర్ణం కులము, ఫోన్ నెంబర్ తదితర వివరాలను నమోదు చేసి రైతు ఫోటోని అప్లోడ్ చేస్తే స్లాట్ బుకింగ్ తేదీ వస్తుందని ఆరోజు రైతులు తమ పత్తి పంటను సీసీఐ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి తీసుకు వెళ్లాల్సి ఉంటుంది అన్నారు. పత్తి కొనుగోలులో దళారీ వ్యవస్థ ను నిర్మూలించి రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అందించడంలో కపాస్ కిసాన్ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. ఈ యాప్ పై వ్యవసాయ శాఖ మార్కెటింగ్ శాఖ సిబ్బంది తమ పరిధిలోని రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి రైతులందరూ ఈ యాప్ లో తమ వివరాలు నమోదు చేసుకొని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జిల్లాలోని వ్యవసాయ సహాయ సంచాలకులు, మార్కెట్ కమిటీ కార్యదర్శులు, సిబ్బంది, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.



## పోషకాహారం అందించటమే పోషణ అభియాన్ లక్ష్యం




- ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పుష్పలత

**పెద్ద శంకరంపేట అక్టోబర్ 7( సిరి న్యూస్) :** పిల్లలు మహిళలకు ఆరోగ్యకరమైన పోషకాహారం అందించడమే పోషణ అభియాన్ లక్ష్యమని ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత అన్నారు.. పోషణ పక్వాడ లో భాగంగా మంగళవారం పెద్ద శంకరంపేట మండలం మల్కాపూర్ సెక్టార్ లోనీ గొట్టిముక్కుల అంగన్వాడీ కేంద్రం లో పొషన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.. అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులు ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం గర్భిణీలు బాలింతలు చిన్నారులకు పోషకాహారం అందిస్తుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. అంగన్వాడి కేంద్రంలో అందించేటటువంటి పాలు గుడ్లు ఆకుకూరలతో కూడినటువంటి భోజనం గర్భిణీలో బాలింతలకు మంచి పోషిక విలువలతో కూడిన ఆహారం లభిస్తుందని అన్నారు.. తల్లి బిడ్డకు జన్మ ఇచ్చిన గంటలోపు ముర్ర పాలూ తప్పని సరిగా అందించాలని అందులో పోషక విలువలు అధికంగా ఉంటాయని తెలిపారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సావిత్రిటీచర్స్ బి సావిత్రి, టి సుశీలా ,ఆయాలు లక్ష్మి, సాయమ్మ గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు..

## తెలంగాణ పరిశ్రమల మౌలిక సదుపాయాల కల్పన

- చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి
- బైపాస్ రోడ్డు పనులను పరిశీలించిన జగ్గారెడ్డి

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 7 (సిరి న్యూస్) :** సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్డులో జరుగుతున్న పనులను ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ (ఐ బి) నుండి బసవేశ్వర విగ్రహం వరకు బైపాస్ రోడ్డు పనులను జగ్గారెడ్డి పరిశీలించారు. పనులు ఆలస్యం పై అసహనం వ్యక్తం చేయడం జరిగింది. పనుల జాప్యానికి కారణాలను హెచ్ యం డి ఏ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోడ్డుకు ఇరువైపులా చెట్లు కరెంటు స్తంభాలు వల్ల రోడ్డు పనులు జాప్యం జరుగుతుంది అన్నారు. డిప్యూటీ ఇంజినీర్ ఎలక్ట్రిసిటీ ఫారెస్ట్ అధికారులను స్వయంగా పరిశీలనకు తీసుకెళ్లి తగు సూచనలు చేయడం జరిగింది పనులు వేగంగా చేయాలని ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని తెలిపారు. బై పాస్ రోడ్డు లో నాలుగు జంక్షన్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. హెచ్ యం డి ఏ ఏఈ వెంకన్న, ఎలక్ట్రిసిటీ ఆడిఈ లక్ష్మన్, ఆర్ అండ్ బి డిఈ రామ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ డి ఈ రఘు ఫారెస్ట్ అధికా రులు, నియోజకవర్గ ఇంచార్జి జూలకంటి ఆంజనేయులు, సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి



తోపాజి అనంత కిషన్, కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, షఫీ, కిరణ్ గౌడ్, మహేష్, వెంకట్రాజు, ఉదయభాస్కర్, విక్రాంత్ శాంతికుమార్ పాల్గొన్నారు.



### డ్రగ్స్ వినియోగం సైబర్ క్రైమ్‌లపై

## పోలీసుల కళాజాత




**మనోహరాబాద్, అక్టోబర్ 7. సిరి న్యూస్):** డ్రగ్స్ వినియోగం, సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలు, సమాజంలో చట్టం, శాంతి భద్రతలపై ఎస్సై సుభాష్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసు కళాకారుల నాటకాలు, పాటలతో కళాజాత అవగాహన కార్యక్రమాలు, సందేశాత్మక ప్రదర్శనలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని ముప్పిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పోలీసు కళాబృందం ప్రజలకు, యువతకు, విద్యార్థులకు పలు అంశాల పైన పాటలు, నాటికల ద్వారా సందేశాత్మక ప్రదర్శన నిర్వహించారు. ఎస్ఐ సుభాష్ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలు, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని యువతకు , విద్యార్థులకు సూచించారు. మంచి మార్గంలో నడిచి చట్టం పట్ల గౌరవం పెంపొందించుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీసు కళాజాత కళాబృందం తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా పోలీసు కార్యాలయంలో

## మహర్షి వాల్మీకి జయంతి



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 7 (సిరి న్యూస్) :** మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని, సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మహర్షి వాల్మీకి రచించిన రామాయణం సత్యం, నీతి, ధర్మం, కర్తవ్యబోధలు సమాజంలో సత్యం, న్యాయం, సమానత్వం స్థాపనకు ప్రేరణగా నిలుస్తాయని, ఆయన ఆశయాలను పాటిస్తూ నీతి మార్గంలో నడవడమే వాల్మీకి మహర్షి కి మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రఘునందన్ రావ్, ఎఆర్ డిఎస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్స్ రమేష్, కిరణ్, సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, నాగేశ్వర్ రావ్, ఆర్ఐ.లు రామా రావ్, రాజశేఖర్ రెడ్డి, డానియెల్, వివిధ సెక్షన్లకు చెందిన డీపీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భవాని మందిరంలో కుంకుమార్చన



**సదాశివపేట. అక్టోబర్ 7. (సిరి న్యూస్) :** భవసార క్షత్రియ సమాజ్ శ్రీ భవాని మందిరంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వాదోని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకము, క్షత్రియ సమాజ్ మహిళలు అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించడం జరిగింది. కుంకుమార్చన అనంతరం అమ్మవారికి హారతి, పాల్గొన్న భక్తులందరికీ మహా అన్నప్రసాద వితరణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. భవసార క్షత్రియ సమాజం సభ్యులు అర్జున్ రావు, శ్రీనివాస్, పతంగి రాజు, లేండాలి త్రయంబక్, ఎం. తులసీదాస్, ఎం. సంజయ్, హరికుమార్, లక్ష్మీకాంత్, నాగేష్, రమేష్, గోవర్ధన్, దయానంద్, సాయి. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, నాయకులు చింత సాయినాథ్, శంకర్ గౌడ్ ,శ్రీధర్ రెడ్డి, గందగే రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల వసూళ్లలో ఉన్న శ్రద్ధ పనిలో లేదు




**నారాయణఖేడ్ సెప్టెంబర్ 7 (సిరి న్యూస్)** : నారాయణఖేడ్ మున్సిపల్ అధికారులు ప్రజల వద్ద ముక్కు పిండి ట్యాక్స్ వసూలు చేస్తున్నారని పనిలో మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వహిస్తున్నారని ఖేడ్ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏ పని చెప్పిన నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. పన్నులు వసూలు చేయడమే పని,


NARAYANKHED MUNICIPALITY
SANGAREDDY DISTRICT
Receipt of Property Tax

House No. 1-1-133
Details of Tax 2019 2020
Demand 96
Amount Collected 96
Balance Nil
Period 1-4-2019 31-3-2020
Signature of the Bill Collector / Signature of the Remitter / Commissioner Narayankhed Municipality

ప్రజల పట్ల ఎలాంటి శ్రద్ధ వహించడం లేదని. ప్రజలు ఆరోపిస్తున్నారు. సమస్యలను గాలికి వదిలేసి చూసేవారు ఎవరూ లేరని నారాయణఖేడ్‌కి మున్సిపాలిటీ హోదా లభించినప్పటి నుండి ఈ రోజు వరకు ప్రజలకు ఇవ్వవలసిన సౌకర్యాలు ఏవీ కల్పించడం లేదన్నారు. మున్సిపాలిటీ ఏర్పడ్డాక ప్రజల పరిస్థితి మరింత దయనీయంగా మారిందనీ.ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఆస్తిపన్ను పేరుతో భారీ మొత్తంలో డబ్బు వసూలు చేస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా స్వరం ఎత్తేవారు లేకపోవడంతో. ముందు గ్రామపంచాయతీ పరిధిలో ఉండగా కేవలం ఒక ఇంటికి రూ.92 పన్ను ఉండేది. ఇప్పుడు అదే ఇల్లుకు గోడలు మట్టి, ఇటుకలతో నిర్మించబడి, పైకప్పు టిన్ షీటుతో ఉండగా దాని పన్ను రూ.6454కు పెంచారన్నారు. ఇది పేద ప్రజలపై భరించలేని భారంగా మారిందన్నారు. మరోవైపు మున్సిపాలిటీలో ప్రాథమిక సదుపాయాలు కూడా అందించడంలేదు.వార్డ్ నం. 15లో ఒక ప్రభుత్వ బోర్‌వెల్ ఉంది. అది గత రంజాన్ (మార్చి నెలలో) నుంచి పాడై ఉందన్నారు. రంజాన్ సమయంలోనే మున్సిపల్ కమిషనర్‌ను కలసి దీనిపై ఫిర్యాదు కూడా చేశామన్నారు. అయినప్పటికీ బోర్‌వెల్ మరమ్మతు చేయలేదు. తర్వాత మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ మేనేజర్‌లకు పలుమార్లు ఫోన్ చేసినా ఫోన్‌లు ఎత్తలేదు. 5 మే నెలలో రాతపూర్వక ఫిర్యాదు కూడా ఇచ్చామన్నారు, అయినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి ఉలుకు పలుకు లేదు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారయ్యిందన్నారు. ఇప్పటికీ ఆ బోర్‌వెల్ అలాగే వదిలేశారన్నారు. ఇది చూస్తుంటే మున్సిపల్ అధికారులకు పన్నుల మీద ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలపై లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి, స్థానికుడైన జహీరాబాద్, ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, కలుగ చేసుకుని మున్సిపల్ శాఖ వసూలు చేస్తున్న ఆస్తిపన్నును తిరిగి పరిగణనలోకి తీసుకొని, పేద మధ్యతరగతి ప్రజలు ఇబ్బందుల్లో ఉన్న వారిని గుర్తించి పన్ను భారాన్ని తగ్గించాలని, తద్వారా ప్రజలకు కొంత ఉపశమనం లభించును. నారాయణఖేడ్ ప్రజలు కోరుతున్నారు.




Municipal Commissioner Narayankhed
Muncipality
BUS STOP BUS STOP
SANGAREDDY
Narayankhed
Date: 2025-10-07 Time: 09:12:51
SALE
AUTH CODE: RRN:
PAID BY: UPI
BASE AMOUNT: Rs. 6,454.00
VERSION V-2.0

| | |
|---|---|
| Name | Abdul Jabbar |
| Service Rendered | PROPERTY_TAX |
| Door No. | 1-1-133 |
| ULB Name | Narayankhed Municipality |
| ULB ID | 1241 |

# మత తత్వం ఎక్కువైతే దేశ మనుగడకు ముప్పు



**హత్నూర, అక్టోబర్ 07,(సిరి న్యూస్)** : దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయ్ పై ధర్మాసనం లోనే చెప్పు లేపీ అవమానపర్చడం అత్యంత హేయమైన చర్యగా ఖండిస్తున్నాని మీనంపల్లి కిషన్ రావు సామాజిక ఉద్యమ నాయకుడు మంగళవారం అన్నాడు. భిన్నత్వంలో ఏకత్వం గల మన భారత దేశంలో అతి పోకడలు విపరీత ధోరణ స్థాయికి చేరుకుంటున్నాయి. 06 అక్టోబర్ 2025 సోమవారం సుప్రీమ్ కోర్టులో ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయ్ పై న్యాయవాది రాకేష్ కులవివక్ష చూపిస్తూ చెప్పు లేపి అవమాన పరిచడం మత అహంకారానికి నిదర్శనం.భారత రాజ్యాంగ స్ఫూర్తితోనే న్యాయవాదిగా నియమితు లయ్యి,అదే రాజ్యాంగ బద్దంగా నియమితులైన ప్రధాన న్యాయమూర్తి ని గౌరవించక పోవడం మూర్ఖత్వం. మున్ముందు పరిస్థితులు ఇలాగే ఉంటే దేశ మనుగడకు ముప్పు తప్పదు. ప్రధాన న్యాయమూర్తిని అవమాన పరిచిన లాయర్ ను భర్తరఫ్ చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నాడు.

# పోషణ ఆహారంపై అవగాహన




**నారాయణఖేడ్ సెప్టెంబర్ 7 (సిరి న్యూస్)** : నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలోని కల్హేర్ బాచుపల్లి అంగన్వాడి టీచర్ సెక్టార్ లో పోషణ మాసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని నారాయణఖేడ్ ప్రాజెక్టు సిడిపిఓ శ్రీమతి ఎన్ సుజాత, మాట్లాడుతూ పాలిచ్చే తల్లులకు గర్భిణీ స్త్రీలకు కిశోర బాలికలకు పోషకాహారం చాలా అవసరమన్నారు. అదేవిధంగా ఇంట్లో ఉండేటటువంటి చిరుధాన్యాలు ముతక ధాన్యాల వల్ల అనేక రకాల పోషకాలు ఉంటాయని వాటిని మనం సక్రమంగా వినియోగించుకోవడం వల్ల ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చని సూచించారు. నారాయణఖేడ్ ప్రాజెక్టు సిడిపిఓ శ్రీ సుశీల, మాట్లాడుతూ పోషకాహార విలువలను తెలియజేశారు. పోషకాహారం తీసుకోవడం వల్ల వచ్చే లాభాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ప్రాజెక్టు కల్హేర్ సూపర్వైజర్ శ్రీమతి ప్రమీల మహిళా సాధికారత కేంద్రం ఫైనాన్షియల్ స్పెషలిస్ట్ పి నర్సింహులు, అంగన్వాడీ టీచర్స్ ఆయాలు తదితరులు పాల్గొనడం జరిగింది.




# స్విమ్మింగ్ కోచ్ ను నియమించాలి



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 7 (సిరి న్యూస్)** : సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని సిమ్మింగ్ ఫుల్ లో సిమ్మింగ్ కోచ్ లేక స్విమర్స్ ఇబ్బందులకు గురవుతున్నారని మంగళవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ డిఎస్ఏ కార్యాలయంలో డివైఎస్ఓ కాసిం బేగ్ కు పేరెంట్స్ వినతి పత్రం అందజేశారు. రాజీవ్ పార్క్ పక్కన గల స్విమ్మింగ్ పూల్ లో ప్రతిరోజూ అనేకమంది విద్యార్థులు, యువకులు ఈత నేర్చుకోవడానికి వస్తుంటారని, ప్రస్తుతం శిక్షణ ఇచ్చే కోచ్ లేకపోవడంతో వారికి సరైన మార్గదర్శకత్వం అందడం లేదని పేరెంట్స్ ఆవేదన వ్యక్తం చేశారు. స్విమ్మింగ్ క్రీడలో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న స్విమర్స్ ఇక్కడ ప్రతిరోజు ప్రాక్టీస్ చేస్తున్నారని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే అనుభవజ్ఞుడైన కోచ్ అవసరమని అన్నారు. ఈ నేపథ్యంలో వెంటనే అర్హత కలిగిన స్విమ్మింగ్ కోచ్ ను నియమించి, క్రీడాకారుల భవిష్యత్తుకు ఉపయోగపడేలా వెంటనే చర్యలు తీసుకోవాలని డి.వై.ఎస్.ఓ ఖాసిం బేగ్ ను కోరారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెంటనే నియమించే విధంగా చర్యలు తీసుకుంటామని సానుకూలంగా స్పందించిన కాసిం బేగ్.ఈ కార్యక్రమంలో పేరెంట్స్ మహమ్మద్ సిద్దీఖ్, మహమ్మద్ పర్వేజ్, పంతులు హరి శర్మ, మసూద్ ఇంతియాజ్ అహ్మద్ ఖాన్, అజయ్, సంతోష్, మహమ్మద్ అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డికి హరీష్ రావు క్షమాపణ చెప్పాలి



- హరీష్ రావు వాక్యాలను ఖండించిన అందోల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు.
- అల్లాదుర్గం మండల అధ్యక్షుడు శేషారెడ్డి
- వట్టిపల్లి మండలం అధ్యక్షుడు రమేష్ జోషి

**అందోల్ అక్టోబర్ 7 (సిరి న్యూస్) :** ఆందోల్ నియోజకవర్గం లో వట్టిపల్లి మండల పరిధిలో జరిగినటువంటి టిఆర్ఎస్ పార్టీల దసరా అలైబలై కార్యక్ర మంలో హరీష్ రావు చేసినటువంటి అసత్య ప్రచారాలను ఖండిస్తూ జోగిపేట కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లాదుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి మాట్లాడుతూ అల్లాదుర్గం మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధి కృషిచేసిన తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అందోల్ అభివృద్ధి దాత అని అన్నారు. అందోల్ అంటే దామన్న, దామన్న అంటే అందోల్ అని శేషారెడ్డి అన్నారు. అందోల్ నియోజకవర్గంలో మంత్రి ఆయంలో జోగిపేట లో నర్సింగ్ కళాశాల 150 పడకల ఆసుపత్రి, రు.60 కోట్లతో అజ్జమారి బ్రిడ్జి నిధులు మంజూరు చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షులు సంగమేశ్వర్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ డాకూర్ శంకర్, మాజీ కౌన్సిలర్ పిట్ల లక్ష్మణ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ చిట్యాల మధు, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఖలేద్, ఆత్మ కమిటీ డైరెక్టర్ తుడుము యాదయ్య,మార్క్ పెడ్ డైరెక్టర్ శేరి జగన్మోహన్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ ప్రవీణ్, డాకూరి వెంకటేశం, మాజీ కౌన్సిలర్ ప్రదీప్ గౌడ్,మాసంపల్లి అశోక్, శేఖర్, నందు, సతీష్, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య , డాకూరిశ్రీనివాస్ , ఉల్వాల రవి ,భాస్కర్, మురళి, చిన్న, చాపల యాదయ్య, అనిల్, పోచయ్య, నిమ్మ రమేష్ ,వెంకటేశం, పడిగే సత్యం, అల్లే శ్రీకాంత్ , చోటు ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు



**నారాయణఖేడ్ సెప్టెంబర్ 7 (సిరి న్యూస్) :** ఖేడ్ మండల్ హంగిర్గా (కె) గ్రామానికి చెందిన 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు మంగళవారం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చ లేదని కాంగ్రెస్ నాయకులు మా గ్రామానికి రోడ్డు నాణ్యత రహితంగా వేశారని ఈ వర్షానికి పూర్తిగా దెబ్బ తినడంతో నడవడానికి రాని పరిసితి ఏర్పడిందని దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని భావించి. ఖేడ్ మాజీ శాసనసభ్యులు యం,భూపాల్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాని నిలదీస్తూ చేస్తున్న వీరోచిత పోరాటానికి ఆకర్షితులై బిఆర్ఎస్ లో చేరుతున్నట్లు తెలిపారు.త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని మాజీ ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరామన్నారు. గ్రామ ముఖ్య నాయకుడు వైజానాథ్, వారి అనుచరులు సుమారు 100 మంది బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనతో పాటు ప్రభు, గణపతి, బిక్కు నాయక్, అఫ్జల్, రమేష్, రమణ, రత్న పూరి, విట్టల్, విజయ్, జగన్నాథ్, బీరప్ప, కంటెప్ప, మనోహర్, ప్రకాష్, పండరి, నిజాం,విఠల్, సంజు, నగేష్ వీరందరికీ గులాబీ కాండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తరువాత వీరందరితో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గారెంటీల బాకీ కారులను ప్రదర్శించారు. రాష్ట్ర పార్టీ యువ నాయకులు మహారెడ్డి రోషన్ రెడ్డి , మాజీ సర్పంచులు సంగప్ప, సుదర్శన్ పాటిల్, ఏక్నాథ్, గ్రామ పార్టీ అధ్యక్షులు బసవరాజ్, బాబురావు, నర్సారెడ్డి, బీరప్ప, రాములు, అడివప్ప, బిక్కు నాయక్, రాజు, చిన్నప్ప, జగన్నాథ్, గాలెప్ప, శివరాజ్, బసప్ప, ఉన్నారు.



- పాల్గొన్న చింత సాయినాథ్

# భవసార్ క్షత్రియ సమాజ్ భవాని మందిరంలో ప్రత్యేక పూజలు



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 7 (సిరి న్యూస్) :** హాట్కర్ పేట్ సదాశివపేటలో భవసార్ క్షత్రియ సమాజ్ భవాని మందిరంలో అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన, హారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు చింత సాయినాథ్ ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ చింత గోపాల్, పి ఏ సి ఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, ముద్ద నాగు, శ్రీధర్ రెడ్డి, ఖలీం పటేల్, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

# భారీ వర్షానికి కూలిన ఇల్లు



**నారాయణఖేడ్ అక్టోబర్ 7 (సిరి న్యూస్) :** నాగలి గిద్ద మండల్ ఇరక్ పల్లి గ్రామ పంచాయితీ, కారో భారీ తండాలో నిన్న సోమవారం కురిసిన భారీ వర్షానికి తాండకు చెందిన సునీత భర్త పండరి, ఇల్లు కూలిపోవడం జరిగిందన్నారు. ఇల్లు కూలిపోవడంతో తమ బతుకులు రోడ్డున పడ్డాయన్నారు. ఇంట్లో ఉండలేని పరిస్థితి ఏర్పడిందని సగం గోడ కూలి సగం పడిపోవడానికి సిద్ధంగా ఉందని అందులో నివసిస్తే ఎప్పుడు కూలి మీద పడుతుందో అని భయాందోళన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, కల్పించుకొని నిరుపేదలమైన మాకు ఎలాగైనా ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని బాధితులు కోరారు.

# పెద్దమ్మ భవాని ఉత్సవ విగ్రహం ఊరేగింపు



**సదాశివపేట.అక్టోబర్ 7. (సిరి న్యూస్) .**మంగళవారం నాడు రజక కేరిలోని శ్రీ పెద్దమ్మ భవాని మందిరం అమ్మవారి విగ్రహా ఊరేగింపు గారెల తుల్జారాం జిటిఆర్ డెవలపర్స్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహం వీధులలో ఊరేగింపుగా కొనసాగించారు.ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి ఊరేగింపులో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం పాల్గొన్న భక్తులకు మహన్న ప్రసాద వితరణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ మండల అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, చాట్ల సిద్ధన్న, నాయకులు కోడూరి శరత్ చంద్ర, మఠం వీరన్న స్వామి, జై రాములు గౌడ్ రమేష్, బిట్ల ప్రేమ్ కుమార్, రాములు గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, రజక కేరి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లెపల్లి బీఆర్ఎస్ టికెట్ గుంతపల్లి వైపే ?

**కొండాపూర్, అక్టోంబర్ 07(సిరి న్యూస్) :** గుంతపల్లి, గోపులారం, మల్లెపల్లి మూడు గ్రామాలకు ఒక ఎంపీటీసీ ఈసారి టిఆర్ఎస్ బి ఆర్ ఎస్ టికెట్ గుంతపల్లి నేతలకే దక్కనుందా? కొండాపూర్ మండలంలోని మల్లెపల్లి ఎంపీటీసీ స్థానానికి ఈసారి గుంతపల్లి గ్రామం వైపు అధిష్టానం చూపిన సంకేతాలు స్పష్టంగా కనబడుతున్నాయి. మల్లెపల్లి, గోపులారం, గుంతపల్లి మూడు గ్రామాలకు కలిపి ఒక ఎంపీటీసీగా ఉన్న ఈ ప్రాంతంలో, ఇప్పటివరకు గుంతపల్లి గ్రామానికి టిఆర్ఎస్ (ప్రస్తుతం బి ఆర్ ఎస్) నుండి ఎంపీటీసీ టికెట్ దక్కలేదు. పార్టీ ఆవిర్భావం నుండి పదేపదే టికెట్ మల్లెపల్లి, వైపే వెళ్ళడంతో గుంతపల్లి నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఈసారి తమ గ్రామానికి అవకాశం రావాలని బలంగా కోరుతున్నారు. సుమారు 1200 పైగా ఓట్లు గుంతపల్లిలో ఉండటంతో, పార్టీ గెలుపు సమీకరణాల్లో ఈ గ్రామం కీలక భూమిక వహిస్తుందని చెబుతున్నారు. పార్టీ టికెట్ ఇస్తే “గెలిపించి మాట నిలుపుకుంటాం” బి ఆర్ఎస్ నాయకులు హామీ ఇచ్చినట్లు సమాచారం.అధిష్టానం కూడా గ్రామస్తుల పట్టుదల, సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుంటూ గుంతపల్లి వైపే టికెట్ మళ్లించే అవకాశాలు బలంగా ఉన్నాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# ఖేడ్ లో న్యాయవాదుల నిరసన



**నారాయణఖేడ్ సెప్టెంబర్ 7 (సిరి న్యూస్):** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయిపై ఒక న్యాయవాది బూటు విసిరిన ఘటన కు నిరసిస్తూ నారాయణఖేడ్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. ఈ దాడిపై ఆగ్ర వ్యక్తం చేస్తూ న్యాయవాదులు నేడు విధులను బహిష్కరించారు. న్యాయస్థానంకు మద్దతుగా నినాదాలు చేస్తూ బార్ అసోసియేషన్ పరిసరాల్లో నిరసన తెలిపారు. అధ్యక్షులు భోజిరెడ్డి, కార్యదర్శి నరసింహ రావు, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.



# మా కాలనీకి రోడ్డు వేయండి

# మహా ప్రభో

- వాహనదారుల తీవ్ర ఇబ్బందులు
- చిన్నపాటి వర్షానికే రోడ్డు చిత్తడి
- రోడ్డు గురించి 20 సంవత్సరాల తీరని కల
- హనుమాన్ నగర్ కాలనీవాసుల మోర






**సదాశివపేట. అక్టోబర్ 7 (సిరి న్యూస్) :** సదాశివపేటలోని ఎనిమిదవ వార్డ్ హనుమన్ నగర్ కాలనీ లో ఆక్స్ఫర్డ్ స్కూల్ నుండి హనుమాన్ మందిరం వరకు రోడ్డు అద్వానంగా పరిస్థితిగా ఏర్పడింది. హనుమాన్ నగర్ కాలనీలో దాదాపుగా 250 కుటుంబాలు ఉన్నాయి. ఆ రోడ్డుపై నిరంతరం వాహనదారులు, నడుచుకుంటూ వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. గత 20 సంవత్సరాలుగా రోడ్డు సదుపాయం లేక కాలనీ వాసులు ఇబ్బందులకు గురవుతున్నామని, ఇప్పటివరకు ఈ రోడ్డులో ముగ్గురు వాహనాల పై నుండి కిందపడి కాలు చేతులు విరగడం జరిగిందన్నారు. ఇప్పటివరకు కలెక్టర్ కు, కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, అయినా కూడా కానీ మాకు ఇంతవరకు మాకు రోడ్డు సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. అధికారులు ఇప్పటికైనా మా కాలానికి రోడ్డు వేయండి మహా ప్రభో అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎనిమిదవ వార్డులోని హనుమాన్ నగర్, శక్తి నగర్ కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ నాయకుల విస్తృత స్థాయి సమావేశం

- పాల్గొన్న కాంగ్రెస్ జహీరాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి చంద్రశేఖర్



**జహీరాబాద్ అక్టోబర్.07(సిరి న్యూస్) :** జహీరాబాద్ పట్టణంలోని పార్లమెంట్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి గారి అధ్యక్షతన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో రాబోయే ఎంపీటీసీ,జడ్పీటీసీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి డా॥ఎ.చంద్రశేఖర్ ,సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా॥సిద్దం.ఉజ్వల్‌రెడ్డి మహ్మద్.తన్వీర్ గార్లు పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలుపించాలని పిలుపు నిచ్చారు.అనంతరం బిఆర్ యస్ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరిన శేఖాపూర్ తాండ కార్యకర్తలు,వారికి కాంగ్రెస్ పార్టీ కాండువ కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ముబీన్,మాజీ జడ్పీటీసీలు నాగిశెట్టి,మాణిక్యమ్మ,పీఎసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి,టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కండెం.నర్సింహులు,మాజీ వైస్ ఎంపిపి రాములు,మాజీ ఎంపీటీసీలు&మాజీ సర్పంచ్ లు జి.రాములు,మల్లారెడ్డి,నాగిశెట్టి,నర్సింహులు,జ్యోతి, జగన్మోహన్,నాగు చౌహన్,వెంకట్ రెడ్డి, రాజు,మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబ్బాస్సుమ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు భీమయ్య,అక్బర్,శుక్లవర్ధన్ రెడ్డి,జమిలా లోద్దిళ్, ఖాజామియా, హ ర ద్ పటేల్,కె.నర్సింహులు మరియు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కోటి నష్ట పరిహారం అందజేయాలి

- బాధిత కుటుంబాలతో సిఐటియు భారీ ధర్నా
- జాయింట్ లేబర్ కమిషనర్ కు వినతి




**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 7 (సిరి న్యూస్) :** సిగాచి పరిశ్రమ ప్రమాద బాధిత కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన కోటి హామీ 100 రోజులైన ఎందుకు నెరవేర లేదని, ఘోర దుర్ఘటనకు కారణమైన పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవడంలో ఎందుకు అలసత్వం ప్రదర్శిస్తున్నారని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. మంగళవారం హైదరాబాద్ లో రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలతో కలిసి భారీ ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం జాయింట్ లేబర్ కమిషనర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ ధర్నా సిఐటియు పాశమైలారం పారిశ్రామిక క్లస్టర్ కమిటీ కన్వీనర్ అతిమేల మానిక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ కోటి రూపాయల నష్టపరిహారం ప్రకటించి ఇప్పటివరకు 25 లక్షల రూపాయలు మాత్రమే బాధిత కుటుంబాలకు అందజేశారని విమర్శించారు. గాయపడిన క్షతగాత్రులకు పూర్తి పరిహారం ఇవ్వాలని, కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. మల్లికార్జున్, రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమ రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ రాష్ట్ర నాయకులు శసోమన్న, సిఐటియు సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పి పాండురంగారెడ్డి, నాయకులు శాంత కుమార్, రాజు, తలారి శ్రీనివాస్, నాగ ప్రసాద్, వెంకటేష్, చంద్రయ్య, బంగారాజు, పుల్లంరాజు, శంకరయ్య, నరసింహారెడ్డి సిగాచీ పరిశ్రమ ప్రమాద బాధిత కుటుంబ సభ్యులు సిఐటియు కార్యకర్తలు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు